నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వరంగల్ హనుమకొండ

బుధవారం 6 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 6, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు / PAGES : 8


జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- కుటుంబ సభ్యులకు ఓదార్పు
- బీఆర్ఎస్ పక్షాన అండగా ఉంటామని భరోసా
- అన్నీ తామై చూసిన ఎమ్మెల్యేలు పల్లా, కడియం
- హాజరైన మాజీ మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి, మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, ముత్తిరెడ్డి, ఎంపీ దయాకర్
- కడసారి చూసేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు

# ఉద్యమకారుడికి కన్నీటి వీడ్కోలు

## అశ్రునయనాల మధ్య పాగాల సంపత్‌రెడ్డి అంత్యక్రియలు

## నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అంత్యక్రియలు మంగళవారం చిల్పూరు మండలం రాజవరంలో అశేష జనావళి కన్నీటి నడుమ ముగిశాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు పాగాలకు తుది వీడ్కోలు పలికారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై సంపత్‌రెడ్డి పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. పాగాల తండ్రి జయపాల్‌రెడ్డి, సోదరులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి సహా భార్య సుజాత, కూతురు సంజనను ఓదార్చి బీఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

*-జనగామ, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ)/ స్టేషన్‌ఘన్‌పూర్*

- మధ్యపేజీలో


సంపత్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద నిర్వహించిన అంతిమ సంస్కారాలకు హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు


నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ శివారులో వర్షానికి తడిసిన వరి మెదలు

# రైతన్నకు వాన గుబులు

## తుఫాన్ ప్రభావంతో ఒకటే ముసురు

- కోతల వేళ అన్నదాతల ఆందోళన
- నేలవాలుతున్న వరి, మిర్చి పంటలు
- పత్తి పంటపైనా తీవ్ర ప్రభావం
- కల్లాల్లో తడుస్తున్న ధాన్యం కుప్పలు
- పంటలను కాపాడుకునేందుకు పాట్లు
- ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని పలు మండలాల్లో వర్షం కురిసింది. మంగళ వారం చిరుజల్లులతో మొదలై మోస్తరు వాన పడడంతో వరి, మిర్చి, పత్తి పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉదయం నుంచి ముసురు పడుతుండడంతో వాతావరణం చల్లబడి ప్రజలు బయటకు రావడంలేదు. సరిగ్గా పంట కోతలు, ధాన్యం తరలించే సమయంలోనే వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు ఆగమవుతున్నారు. కోతకొచ్చిన ధాన్యం, పత్తి, మిరుప పంటల్లో నీరు నిలిచింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడువకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

మధ్య పేజీలో

*- నమస్తే నెట్‌వర్క్*